తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

పేజీలు : 08

శుక్రవారం

22 మార్చి 2024



Follow :

# నెగ్గిన పంతం

## పోరాడి నిలబడిన అసమ్మతి వర్గం

**బీజేఎంసీలో మారబోతున్న మేయర్ పీఠం**

**అవిశ్వాసం గెలవడంలో బీజేపీ పెద్ద తలకాయలు?**

**మేయర్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు**

**ఒంటెద్దు పోకడలే కొంపముంచినట్లు సర్వత్రా అభిప్రాయాలు**






గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్ గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మేయర్ మహేందర్ గౌడ్ ఒంటెద్దు పోకోడలు అవినీతి పాలనకు స్వస్తి చెప్పాలని భారాస, భాజపా, కాంగ్రెస్ కార్పొరేటర్లు జనవరి 12న మేయర్‌పై అవిశ్వాస తీర్మానంతో సంతకాలు పెట్టి కలెక్టర్ శశాంకు అందజేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 30 రోజులకు నిర్వహించవలసిన అవిశ్వాసం 34 రోజులు చేరడంతో మేయర్ కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకోవడం పట్ల అసమతి కార్పొరేటర్లు అధికారులపై భగ్గుమన్నారు. ఇంతకీ ఈ అవిశ్వాస తీర్మానం మేయర్‌కు సంఖ్యాబలం లేకున్నా చట్టంలోని లోసుగుల ఆధారంగా స్టే ఆర్డర్ తీసుకురావడంతో పాటు కొన్ని రోజుల తర్వాత మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అసమతి కార్పొరేటర్ల మధ్య మేయర్ పీఠం పోటా పోటీగా కొనసాగింది. మార్చి 21 చివరి అవిశ్వాస తీర్మానం జరుగుతుందో లేదా అన్న సందేహాలు నియోజకవర్గ మొత్తం వ్యాపించాయి. కోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఎలాంటి అవంతరాలకు అడ్డుకట్ట లేకుండా కొనసాగింది.

రాజేంద్రనగర్, మార్చి21 (జనంసాక్షి)

2

### అధిక సభ్యుల మద్దతుతో : రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి

16 మంది కార్పొరేటర్లు నియర్ మహేందర్ గౌడ్‌పై అవిశ్వాసం నోటీసులు అందజేశారు. దాని ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నేడు నిర్వహించిన అవిశ్వాస తీర్మానంలో 16 మంది సభ్యులు అనుకూలతలో చేతులెత్తి ఓటు వేయడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. తదుపరి మేయర్ ఎన్నికపై కలెక్టర్ ఆదేశానుసారం మేయర్ ఎన్నిక జరుగుతుంది.

# భక్తుల కోలాహలం మధ్యన స్నపన తిరుమంజనం..!

హైదరాబాద్, మార్చి 21 (హైదరాబాద్) : భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ శ్రీనివాసుని స్నపన తిరుమంజనం పద్మవిభూషణ్ మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతుల ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరిగినది. శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యులు, గోవర్ధన భట్టాచార్యుల పరివారంచే అపోలో హాస్పిటల్స్ ప్రాంగణంలో నిర్మితమైన ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 3వ పుష్కర, 36వ



వార్షికోత్సవమహోత్సవం జరుగుచున్నాయి. నిత్య హోమం, తిరువీధీ, స్వామివారి అభిషేకం తిలకించి భక్తులు తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాలుపంచుకున్నారు. వేద పండితులు భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు. నేడు ఉదయం 10 గంటల నుండి భాగవత అపర అవతారం సమతామూర్తి స్ఫూర్తి ప్రధాత శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ ఆనంద వల్లి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి "తిరు కల్యాణమహోత్సవం" జరుగును అని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం కష్టపడుదాం

**తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడిపల్లి (జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఎలాగైతే కష్టపడ్డామో అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించేందుకు నిరంతరం కష్టపడుదామని మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కోసం అందరూ కష్టపడ్డారని, అదేస్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేద్దామని సూచించారు. అభ్యర్థులు ఎవరున్నా మల్కాజిగిరి పార్లమెంటులో గెలిపించుకుంటామన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు







**కీసర, మర్చి 21 (జనంసాక్షి) :** మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ లు, బ్లాక్, మండల, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో గురువారం జూబ్లీహిల్స్ లోని మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కార్యాలయంలో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని, సీఎం రేవంత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, పట్నం సునీత మహేందర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు, నాగారం మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోల్ల కృష్ణ యాదవ్, కార్యనిర్వాక అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

# నెగ్గిన పంతం..

గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లో ఆర్డీవో వెంకటరెడ్డి కమీషనర్ శరత్చంద్ర ఆధ్వర్యంలో కొనసాగిన అవిశ్వాస తీర్మానంలో మేయర్ వర్గం సంఖ్యాబలం కార్పొరేటర్లు లేకపోవడంతో మొహం చాటేశారు. కార్పొరేషన్లో జరిగిన అవిశ్వాస తీర్మానంలో మొదటగా నాలుగో వార్డ్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి,16వ వార్డు కార్పొరేటర్ పుష్పలత శ్రీనివాస్ రెడ్డి అవిశ్వాసానికి అనుకూలంగా ప్రతిపాదన చేశారు. ఆ తర్వాత మిగిలిన 14 మంది కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, సంతోషి రాజారెడ్డి, షాపురం శ్రీనాథ్ రెడ్డి, బుర్ర భూపాల్ గౌడ్, లంకల నిఖిల రెడ్డి, ప్రశాంత్ నాయక్, అసలంబి నా అబ్దుల్లా, ముద్దం రాము, రావు కోల్ల మారుతి, ఆసియా బేగం, మద్దెల లత , నాగుల స్రవంతి, బుర్ర అనిత లు చేతులెత్తి తమ ఓటింగ్ని ధ్రువీకరించారు. కోరం సంఖ్య కన్నా ఎక్కువ సభ్యులు చేతులెత్తి అనుకూలంగా ప్రతిపాదించడంతో మేయర్ పీఠం నుంచి మహేందర్ గౌడ్ తప్పుకునే పరిస్థితి ఏర్పడింది.

**అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి భాజపా పెద్ద తలకాయలు?**

అవిశ్వాస తీర్మానం అధికారుల జాప్యంతో ఆగాల్సి ఉందని,అవిశ్వాసం నెగ్గడం వెనుక పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందే విధంగా కేంద్ర భాజపా పెద్ద తలకాయలు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా కార్పొరేటర్లు మేయర్పై అవిశ్వాస తీర్మానం పెట్టినా అది నెగ్గొద్దనే పంతంతో ఎమ్మెల్యే రాష్ట్రం ముఖ్య నేతలతో పావులు కదిపారు. అలాగే మేయర్ మహేందర్ గౌడ్ సైతం పదవి కోసం 10 సంవత్సరంలో భారాసా నుండి కాంగ్రెస్ కు చేరినా మేయర్ పీఠం దక్కకుండా భాజపా పెద్దల ప్రోత్సాహంతోనే జరిగిందని విశ్వసనీయ సమాచారం. దీనికి తోడు భాజపా శ్రేణులతో కలిసి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అవిశ్వాస తీర్మానం అనంతరం అక్కడికి చేరుకోగా అక్కడి కార్పొరేటర్లు యువకులు ఆయనకి ధన్యవాదాలు తెలుపడంతోనే బహిర్గతమైంది.

**మేయర్గా లతా ప్రేమ్ గౌడ్ను ఎన్నుకుంటాం.. :**
**డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి**

మేయర్ ఒంటెద్దు పోకోడలతో కార్పొరేషన్లో పలు వార్డులో అభివృద్ధి కుంటు పడింది. కార్పొరేషన్లో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలంటే మేయర్గా లతాప్రేమ గౌడ్ ను ఎన్నుకుంటాం. లతా ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ.. మేయర్ అవినీతి ఏకపక్షం నిర్ణయాలతో మేయర్ పీఠం కుదేలైందన్నారు. ఈ విజయం ప్రతి ఒక్క కార్పొరేటర్కి చెందుతుందని గత 72 రోజులుగా మాకు డబ్బు ఎర చూపినా, పెద్దలతో సంప్రదింపులు చెప్పినా మేమందరం దేనికి లొంగక అందరం కలిసి ఏకతాటిపై నిలబడినట్లు తెలిపారు. ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ కార్పొరేషన్ నూతన కార్యాలయానికి ఏడు కోట్లు ప్రతిపాదించగా 12 కోట్లుగా బడ్జెట్ పెంచడంలో అవినీతి జరిగిందన్నారు. తమ వార్డుల్లో కార్పొరేటర్లు ఇంటి నిర్మాణంలో ఇబ్బందుల గురి చేశారని పలు కార్పొరేట్ నిర్మాణ సంస్థల్లో కోట్లలో అవినీతి చేతివాటం ప్రదర్శించారని వీటిపై అధికారికంగా మేయర్ ఎన్నిక తర్వాత కక్కిస్తామని తెలిపారు.

**సమిష్టి నిర్ణయంతో త్వరలో పార్టీ మారుతాం..**

16 మంది కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానంపై ఏ పార్టీకి మద్దతు తెలుపుతారని అడిగిన మీడియా ప్రశ్నకి డిప్యూటీ మేయర్ మాత్రం సమిష్టిగా నిర్ణయం తీసుకొని త్వరలో వెల్లడిస్తామన్నారు. మరోవైపు అవిశ్వాస తీర్మానానికి మేయర్ మహేందర్ గౌడ్తో సహా కార్పొరేటర్లు శ్రీలత సురేష్ గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్ గౌడ్, పద్మావతి పాండులు గైర్హాజరు అయ్యారు.




# అక్రమ నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులే

## కాప్రా తహశీల్దార్ సుచరిత



**జవహర్నగర్, మార్చి 21 (జనంసాక్షి) :** అక్రమ నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహశీల్దార్ సుచరిత హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్లో కాప్రా తహశీల్దార్ ఆధ్వర్యంలో సర్వే నెం. 420, 426, 606లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జవహర్ నగర్ పూర్తిగా ప్రభుత్వ భూములే ఉన్నాయని, ఎలాంటి అక్రమ కట్టడాలు చేయరాదని అన్నారు. ప్రభుత్వ భూముల్లో లేఅవుట్లు వేస్తూ అమాయక ప్రజలకు అమ్ముతూ కోట్లు దండుకుంటున్న కబ్జాదారులను వదిలేది లేదని పేర్కొన్నారు. కార్పొరేషన్లో ఎలాంటి అక్రమ నిర్మాణలు చేసిన సహించబోమని తెలిపారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో నిర్మించిన షెడ్లను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్మాహన్రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బద్దం పరుశురాం రెడ్డిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**మల్కాజిగిరి,మార్చ్21(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న ఉద్యమకారులను అసభ్య పదజాలంతో దూషించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం పరశురాం రెడ్డి పై నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్ గౌడ్ విలేకరుల సమావేశంలో తెలిపారు.137 వినాయక నగర్ వాట్సప్ గ్రూపులో తాగిన మైకంలో బద్దం పరుశురాం రెడ్డి ఉద్యమకారులను విచక్షణారహితంగా వాయిస్ మెసేజ్ లు పెట్టి దూషిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.పరశురాం రెడ్డిని ప్రశ్నించినందుకు తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్ గౌడ్ ను విచక్షణ కోల్పోయి నోటికి వచ్చినట్లు తిట్టడమే కాకుండా నీ అంతు చూస్తా అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డాడని ఆరోపించారు. వాట్సప్ గ్రూపులో వాయిస్ మెసేజ్ లతో నోటితో చెప్పడానికి వీలు కాని బాషలో పరశురాం రెడ్డి దూషించారని వాపోయారు.నీ అంతు చూస్తాను గతంలో నీ కాళ్ళు విరుగొట్టిచ్చాను అయినా నీకు బుద్ధి రాలేదు,త్వరలో నీ పని చేస్తానంటూ శేఖర్ గౌడ్ ని పరశురాం రెడ్డి హెచ్చరించారు.దీనిపై స్పందించిన తోటి తెలంగాణ ఉద్యమకారులు శేఖర్ గౌడ్ కు సంఘీభావంగా ఆయన ఇంటికి వచ్చి పరామర్శించారు.తాగిన మైకంలో ఉద్యమకారులను తిట్టిన బద్దం పరుశురాం రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి గౌడ్,గోపాల్ ముదిరాజ్, గోపి యాదవ్,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ చారి,సాగర్ గౌడ్,హేమంత్ చౌదరి,స్వామి గౌడ్,కుమార్, మచ్చేందర్,రంజిత్,రాజు,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**కొడంగల్ మార్చి21(జనం సాక్షి):**వేసవిలో కాలంలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీందర్ యాదవ్, కొడంగల్ ఎస్ఐ భారత్ రెడ్డి అన్నారు.గురువారం కొడంగల్ పట్టణ కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందల అమ్మ నాన్న ఫౌండేషన్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా రవీంద్ర యాదవ్ ఎస్ఐ భారత్ రెడ్డి.నరేష్ రాజు నరేష్,ప్రవీణ్ కుమార్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన అమ్మ నాన్న ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు.చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు.ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.కార్యక్రమములో డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీందర్ యాదవ్ కొడంగల్ ఎస్ఐ భారత్ రెడ్డి,నరేష్ రాజు.ప్రవీణ్ కుమార్,వేణు,బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంబురంగా కశ్యపి రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కాప్రా మార్చి 21 (జనంసాక్షి) :** పజ్జూరి కాశ్యపి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం సాధన మెంటల్లీ ఛాలెంజ్ రీహబిలిటేషన్ స్కూల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ కమలానగర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో పాఠశాలలోని మానసిక విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు సంబురంగా నిర్వహించారు. అనంతరం భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, స్కూల్ యాజమాన్యం మధుసూదన్ రెడ్డి, సురేఖ రెడ్డి, నాగన్న, మండ సురేష్, రాజేంద్రప్రసాద్ రాజు, వంజరి ప్రవీణ్, రవికుమార్, నాగేశ్వర్ రెడ్డి, కుటుంబ సభ్యులు దేవేందర్ రెడ్డి, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## కుర్మిద్ద యువజ్యోతి యూత్ ఉపాధ్యక్షులు పంది శ్రీను కామినేని హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం, మార్చి 21 (జనంసాక్షి) :** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కుర్మిద్ద గ్రామ పంచాయితీ కార్యదర్శి అనిల్ రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో యువజ్యోతి యూత్ ఉపాధ్యక్షులు పంది శ్రీను ఆధ్వర్యంలో కామినేని హాస్పటల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కామినేని హాస్పటల్ వైద్యులు సుమారుగా 150 మందికి పైగా బీపీ, షుగర్ టెస్టులు పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్తులు ఇబ్బందులు లేకుండా దోపిడీ లేకుండా వైద్యం చేయాలని సూచించారు. తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. కామినేని హాస్పటల్ వైద్యులు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ జబ్బులతో ఇబ్బందులు పడే పేద ప్రజల దృష్ట్యా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలతో తమ హాస్పిటల్ ముందంజలో ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన పంది శ్రీనుకు గ్రామంలో అభినందనలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పటల్ మార్కెటింగ్ కో-ఆర్డినేటర్ దేవేందర్, వైద్యులు డాక్టర్ కార్తిక్, డాక్టర్ అర్చిస్మా, అంగన్వాడి టీచర్ సుల్తానా బేగం, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ టి. అశోక్, యువజ్యోతి యూత్ సభ్యులు గోపలి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటిఎస్ క్రింద రూ. 1.43 కోట్ల చెక్కు అందజేత

**రాజేంద్రనగర్, మార్చి 21(జనం సాక్షి) :** రాజేంద్ర నగర్ డాకెట్ నంబర్ 606 నుండి ఓటిఎస్ క్రింద రూ. 1.43 కోట్ల చెక్కు ను టిఐ.యాదయ్య ,బిసి వర ప్రసాద్‌తో కలిసి కమిషనర్ కె. రవికుమార్ కు అసోసియేట్ డీన్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ తరపున అందజేశారు.

# తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కి ఘనంగా సన్మానం



**కొడంగల్ మార్చి21(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరిగారి ప్రితం గారిని హైదరాబాద్ గాంధీభవన్ లోని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూల బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము,పట్టణ ప్రచార కార్యదర్శి కృష్ణంరాజు, సీనియర్ నాయకులు వెంకటేశం, నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శని త్రయోదశి సందర్భంగా ముస్తాబైన ఎన్కతల శనీశ్వర ఆలయం



**మోమిన్ పేట మార్చి 21( జనం సాక్షి)**

మోమిన్ పేట మండలంలోని ఎన్నికల గ్రామంలో వెలసిన శ్రీ శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో ఉన్న శనీశ్వర స్వామి ఆలయం శని త్రయోదశి పురస్కరించుకొని రంగులందుల విద్యుత్ దీపాలతో అలంకరించారు శనివారం ప్రస్తుత సంవత్సరంలోనే మొదటి త్రయోదశి కావడంతో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు దూర ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలు భక్తులు వస్తున్నందున భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాలు ఉచిత వైద్య శిబిరం రాగునీటి వసతి వంటి సదుపాయాలు ఆలయ కమిటీ ఈవో నరేందర్ ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాటు చేస్తున్నారు సప్త మందిరాలు సప్త వృక్షాలు నవగ్రహాల ను దర్శించుకుంటే మనిషికి పట్టిన శని తొలగిపోతుందని భక్తుల విశ్వాసం శని త్రయోదశి పురస్కరించుకొని ఆలయ ఆవరణలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి సన్నిధిలో తైలాభిషేకాలు చేసి స్వామి కృపకు పాత్రులు కావాలని వారు సూచించారు

# బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు అభినందనల వెల్లువ



**రాజేంద్రనగర్, మార్చి 21(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా గురువారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించిన డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు రవీందర్ రెడ్డి, రాము, పుష్పలత శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ ,సంతోషి రాజిరెడ్డి, ,శ్రీనాథ్ రెడ్డి, నిఖిల సంగారెడ్డి. స్రవంతి నరేందర్. మాలతి నాగరాజు. ఆసియా ఖాజా భూపాల్ గౌడ్ అస్లంబిన్ మహమ్మద్ .ప్రశాంత్ నాయక్. అనిత వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# లాల్‌గడి మలక్‌పేట్‌లో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**శామీర్ పేట్ (జనం సాక్షి ) :**లాల్ గడి మలకపేట గ్రామం లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు . ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు,గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరి తిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు .ఈ కార్య క్రమములో గ్రామ బిల్ కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి కారోబార్ రంజిత్ ,అభిలాష్ ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 132 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న 33 మందిని రిఫర్ చేశారు .వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి పేర్కొన్నారు .ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు ఒమార్ ,అభిషేక్ , వైభవి , దివ్య ,సమ్రాన్,మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున,పూజ ,లు పాల్గొన్నారు .

# త్రాగునీటి ప్రాముఖ్యతపై మమత పెశర ఇంటింటి ప్రచారం

**ఖైరతాబాద్, మార్చి 21 (జనం సాక్షి) :** త్రాగునీటి ప్రాముఖ్యతపై ప్రముఖ సామాజిక ఆరోగ్య కార్య కర్త మమత పెశర ఇంటింటి ప్రచారం నిర్వహించా రు. వర్షపు నీటిపై ఆధారపడిన తెలంగాణ రాష్ట్రం, ప్రజలు నీటి సంబంధింత అనారోగ్యాలు, కలుషితా లకు గురవడానికి వదిలేస్తోందన్నారు. మాధవపు రం పట్టణంలో సురక్షితమైన త్రాగు నీటి సదుపా యం లేకపోవడం వలన అనారోగ్యాలు తలెత్తాయ న్నారు. తమ పొరుగున ఉన్న వారి అనారోగ్య లక్ష ణాలకు చికిత్స చేస్తున్న మమత పెశర, ఈ మూల సమస్యను గుర్తించి తాను పరిష్కరించాలని తెలు సుకున్నారు. మాధవపురంలో నీటిని ఫిల్టర్ చేసే స్టేషన్ ను ఏర్పాటు చేయడానికి సేఫ్ వాటర్ నెట్ వర్క్ ను సంప్రదించారు. అది ఏర్పాటైన తరువా త, శుద్ధి చేసిన నీరు త్రాగవలసిన ప్రాధాన్యత గు రించి తమ కమ్యూనిటీకి అవగాహన కల్పించడాని కి మమత ఆమె ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసారు. నేడు ఈ పట్టణంలో ప్రజలు నీటి సంబంధిత అనా రోగ్యాలతో బాధపడటం లేదు. భారత దేశం అంత టా ఐజల్ ఫిల్టరేషన్ స్టేషన్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా సేఫ్ వాటర్ నెట్ వర్క్, పెప్సీకో ఫౌండేషన్ లు 1.3 మిలియన్ ప్రజలకు సురక్షితమైన త్రాగు నీటిని కేటాయించింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ఎల్బీనగర్, మార్చి 21 (జనం సాక్షి) :** తెలంగాణ ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మరియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దీపా దాస్ మున్సి ఉప ముఖ్య మంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి గారు మరియు తుమ్మల నాగేశ్వర్ రావు సమక్షంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో దీపా దాస్ మున్సి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ నుంచి గెలిచిన ఆమె అనంతరం టిఆర్ఎస్ లో చేరారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ లో చేరానన్నారు. ఆమెతో పాటు కర్మన్ ఘాట్ అంజన్న ఆలయ మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్ ,అఖిల భారత రాష్ట్ర గౌడ సంగం అధ్యక్షులు కురెళ్ల వేములయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటగిరి శ్రీనివాస్ గౌడ్ హనుమాన్ ఆలయ మాజీ డైరెక్టర్ చేగోని అశోక్ గౌడ్ , సీనియర్ నాయకుడు జై శంకర్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు, లింగాల కిషోర్ గౌడ్, దెంది శశిధర్ రెడ్డి వున్నారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన నాగిల్ల



**కాప్రా, మార్చి 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని గురువారం ఆయన నివాసంలో చర్లపల్లి డివిజన్ కు చెందిన ఉద్యమకారుడు నాగిల్ల బాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిరుపేద రెడ్ల చిరకాల స్వప్నం రెడ్డి కార్పొరేషన్ ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు తగిన గుర్తిపు ఇవాళని కోరారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చల్లా

**మహేశ్వరం మార్చి 21 (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అర్బన్ ఫినాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తన పైన నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ చల్లా నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్ధాల మౌనిక శ్రీశైలం, చల్లా శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, విజయ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ కీసరి యాదిరెడ్డి, సుభాష్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

## లింగంపల్లిలో 10కిలోల గంజాయి పట్టివేత

### తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,మార్చి21(జనంసాక్షి) :** శేరిలింగంపల్లిలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు 10 కేజీల గంజాయి సీజ్ చేశారు. ఒడిస్సా నుంచి ఆంధ్ర మీదుగా హైదరాబాద్‌కు గంజాయిని పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లో స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుకున్నారు. గంజాయిని హైదరాబాద్ లో ఓ వ్యక్తి అప్పగించే ప్లాన్ చేస్తుండగా పట్టుకున్నారు. ఒడిస్సాకు చెందిన రాహుల్ అనే యువకుడిని రెడ్ హాండెడ్ గా పట్టుకున్నారు. గంజాయి చిన్న చిన్న ప్యాకెట్స్ లో ప్యాకింగ్ చేసి గచ్చిబౌలి ప్రాంతంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు, ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు విక్రయిస్తున్నట్టు విక్రమ్ ఒప్పుకున్నాడు. హైదరాబాద్ కు చెందిన విక్రమ్, ఒడిస్సాకు చెందిన జగన్నాథ్ బిస్వా పరారీలో ఉన్నారు. ఎన్ డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.హైదరాబాద్‌లోని లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో నిందితుడు దిగగానే 10 కిలోల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు ఓ వ్యక్తి గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు లింగంపల్లి స్టేషన్‌కు చేరుకుని నిఘా ఉంచారు. రైలు దిగి స్టేషన్ నుంచి బయటకు వస్తున్న ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువకుడి బ్యాగులో ఉన్న 10 కిలోల గంజాయిని సీజ్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కాళేశ్వరం డిజైన్లపై ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ ఆరా

### వరుసగా రెండోరోజూ ఇంజనీర్లతో భేటీ

**హైదరాబాద్,మార్చి21(జనంసాక్షి) :** నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ రెండో రోజు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో సమావేశమైంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ ఇంజినీర్లతో విడివిడిగా చర్చలు జరిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ డిజైన్ల వివరాలపై ఆరా తీస్తోంది. వాటిని రూపొందించిన సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో ఇప్పటికే బుధవారం సమావేశమైంది. గురువారం కూడా ఈ భేటీ కొనసాగింది. ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన ఇంజినీర్లతో విడివిడిగా సమావేశమవుతున్న చంద్రశేఖర్ అయ్యర్, సభ్యులు.. డిజైన్లకు సంబంధించిన వివరాలు తీసుకున్నారు. ఆనకట్టల నిర్వహణ బాధ్యతలు చూసే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగం నుంచి కమిటీ సమగ్ర వివరాలు కోరింది. 2019లో సమస్యలు ఉత్పన్నమైనప్పటి నుంచి తీసుకున్న చర్యలు, చేపట్టిన తనిఖీల వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణ పనులు చేసిన గుత్తేదార్ల ప్రతినిధులతోనూ నేడు సమావేశం కానుంది. మూడు ఆనకట్టల మోడల్స్‌ను కమిటీ శుక్రవారం పరిశీలించనుంది.

## కొనసాగుతున్న బదిలీల వేటు

**న్యూఢిల్లీ,మార్చి21 (జనంసాక్షి) :** సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం బదిలీల వేటు కొనసాగిస్తోంది. తాజాగా అస్సాం, పంజాబ్‌లోని జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల్ని బదిలీ చేసింది. ప్రముఖ రాజకీయ నాయకులతో బంధుత్వం ఉన్న అధికారులను ఆ విధుల నుంచి పక్కనపెట్టామని తెలిపింది. ఆ పోస్టులు ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ అధికారులకు కేటాయించినవి కావడంతో ఈ చర్యలు తీసుకుంది. అలాగే పంజాబ్, ఒడిశా, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నాన్ ఎన్‌కేడర్ జిల్లా మేజిస్ట్రేట్లు ఎస్పీలను ఇతర విభాగాలకు మార్చాలని ఆయా ప్రభుత్వాలకు సూచించింది. ఇటీవల పశ్చిమ్ బెంగాల్ డీజీపీతో పాటు 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తప్పించిన సంగతి తెలిసిందే. వారితోపాటు రెండు రాష్ట్రాల్లో సాధారణ పరిపాలనశాఖ కార్యదర్శులను బదిలీ చేసింది. ఎన్నికలకు సంబంధంలేని విధులకు డీజీపీ రాజీవ్ కుమార్‌ను బదిలీ చేయాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఈసీ ఆదేశించింది. ఆయనకు జూనియర్‌గా ఉన్న అధికారిని డీజీపీగా తాత్కాలికంగా నియమించాలని సూచించింది. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, గుజరాత్, ఝార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ హోంశాఖల కార్యదర్శులపైనా ఈసీ వేటు వేసింది. వీరంతా ముఖ్యమంత్రి కార్యాలయంతోపాటు మరో చోట విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొంది. దీనివల్ల ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతకు భంగం కలుగుతుందని భావించినట్లు వెల్లడించింది.

## అరిస్టాటిల్ పి.జి కళాశాలలో రక్తదాన శిబిరం




**మొయినాబాద్, మార్చి 21, (జనంసాక్షి) :** చిలుకూరు రెవెన్యూ పరిధిలోని అరిస్టాటిల్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం గురువారం నిర్వహించడం జరిగింది. అరిస్టాటిల్ పి.జి కళాశాల మరియు కె.జి రెడ్డి ఎన్.ఎస్.ఎస్ విభాగం, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కాపిటల్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్.శ్రీనివాస్ రెడ్డి , డా. సత్యనారాయణ రెడ్డి, ఉదయశ్రీ శిబిరాన్ని ప్రారంబించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎల్. శ్రీనివాస్ రెడ్డి ఈ శిబిరం ద్వారా రక్తాన్ని సేకరించి ప్రాముఖ్యతను వివరించారు. శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లు కె. మల్లారెడ్డి, టి. రమేష్, పాల్గొన్ని కార్యక్రమములో 72 మూనిట్ల రక్తాన్ని సేకరించి విజయవంతం చేశారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం



**మొయినాబాద్, మార్చి 21(జనం సాక్షి):**గురువారం పెద్ద మంగళారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది ఇందులో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎలక్షన్ ఆఫీసర్ శాలిని మేడం రావడం జరిగింది. ఇందులో కార్యవర్గ సభ్యులు మొత్తం 9 మందిని ఎన్నుకోవడం జరిగింది ఇందులో ప్రెసిడెంట్ గా పొన్న ప్రభాకర్ ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్ గా మేక కూడా మల్లేష్ ముదిరాజ్ జనరల్ సెక్రెటరీగా మేకగూడెం శ్రీనివాస్ ముదిరాజ్ ట్రెజరర్ గా అనిమోని నాగభూషణం ముదిరాజ్ మరియు ఐదు మంది కార్యవర్గ సభ్యులుగా ఉన్న నరసింహ ముదిరాజ్ పొన్న సుదర్శన్ ముదిరాజ్ మేక కూడా నరేంద్ర ముదిరాజ్ మేకగూడెం నరసింహ ముదిరాజ్ మేకగుడెం నరేందర్ ముదిరాజ్ గా ఎన్నుకోవడం జరిగింది

## ఘనంగా శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయము 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**ఎల్బీనగర్, మార్చి 21 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ నందు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం పుష్కర బ్రహ్మోత్సవాలు సందర్భంగా రెండవ రోజు ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత, శ్రీ రమాలక్ష్మి అమ్మవార్లకు ధ్వజస్థంబానికి ధాన్యదివాస కార్యక్రమము, శ్రీ మహా మృత్యుంజయ పాశుపత హోమము హారతి కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి పాల్గొన్నారు.శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ, హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి మరియు రాజ్దేశ్ పాండ్ పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు జరుగును. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, దేవాలయ ధర్మకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతాఉన్నవి.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి, ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, విజ్జేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, హరీష్ రెడ్డి, నిర్మలేష్ గుప్తా, హరి గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్, సుంకరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా ముగిసిన వెల్చల్ లక్ష్మి నరసింహస్వామి జాతర ఉత్సవాలు



**మోమిన్ పేట మార్చ్ 21 (జనం సాక్షి) :** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా గురువారం ముగిశాయి బుధవారం రాత్రి రథోత్సవంతో గురువారం తెల్లవారుజామున శ్రీ వెలిచాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ సన్నిధికి భారీ ఊరేగింపు రథాన్ని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో తరలించారు గురువారం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ గౌడ్, విజయకుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ ప్రాంతంలోని రెండవ యాదగిరిగుట్టగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వికారాబాద్ జిల్లాలోనే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలు తరలివచ్చారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా త్రాగు నీటి వసతి అన్నదానం వైద్య సదుపాయం వంటి సదుపాయాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఆయన వెంట జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవరెడ్డి చేవెళ్ల పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ రమేష్ ముదిరాజ్ మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి బిజెపి యువజన విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి ఆయన తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోశాధికారి గొల్ల శేఖర్ ఉపాధ్యక్షుడు పెంటయ్య రఘురాం రెడ్డి ప్రభువు సాగర్ కావాలి శ్రీనివాస్ విజయేందర్ రెడ్డి శ్రీశైలం కాంగ్రెస్ నాయకులు నరోత్తం రెడ్డి కిరణ్ కుమార్ శ్రీనివాస్ దామోదర్ సమ్మయ్య వి ఆర్ ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి మున్నూరు వీర ల్ ప్రతాప్ రెడ్డి రమేష్ పురోహితులు తదితరులు పాల్గొన్నారు.